Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

శుక్రవారం 23-01-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 226 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

# ‘తెలంగాణ రైజింగ్ 2047’ విజన్‌కు గ్లోబల్ మద్దతు

☑దావోస్ వేదికగా తెలంగాణకు పెట్టుబడుల వర్షం
☑టాటా చైర్మన్‌తో సీఎం రేవంత్ కీలక భేటీ
☑మూసీ నది పునరుజ్జీవనానికి టాటా గ్రూప్ భాగస్వామ్యం
☑4మూసీ పరివాహక ప్రాంతం ఆర్థిక హబ్‌గా మారే ప్రణాళిక
☑యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఒలింపిక్స్ లక్ష్యంగా ముందడుగు
☑పుణ్యక్షేత్రాల్లో అంతర్జాతీయ హోటళ్లు, రిసార్టులపై టాటా ఆసక్తి
☑రూ.19,500 కోట్ల పెట్టుబడులు వేలాది ఉద్యోగాలకు బాట

న్యూస్ డెస్క్, 22 జనవరి (ఇది కద నిజం)

స్విట్జర్లాండ్‌లోని దావోస్ వేదికగా జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో తెలంగాణ రాష్ట్రం పెట్టుబడుల వేటలో సరికొత్త రికార్డులను సృష్టించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందం అంతర్జాతీయ దిగ్గజ సంస్థలతో జరిపిన చర్చలు సఫలమై.. రాష్ట్రానికి భారీగా పరిశ్రమలు తరలిరానున్నాయి. ఈ పర్యటనలో అన్నింటికంటే ప్రధానంగా ‘టాటా గ్రూప్’ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో జరిగిన భేటీ రాష్ట్ర అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలవనుంది.

మిగతాది 2 లో




## గ్రూప్-1పై నియామకాలపై అదే సస్పెన్స్.. హైకోర్టు తీర్పు వాయిదా


2 లో

న్యూస్ డెస్క్, 22 జనవరి (ఇది కద నిజం): గ్రూప్-1 నియామకాలపై తెలంగాణ హైకోర్టు తీర్పును వాయిదా వేసింది. వచ్చే నెల 5న తుది తీర్పు వెల్లడించనున్నట్లుగా ధర్మాసనం తెలిపింది. అయితే కేసుకు సంబంధించి తీర్పు కాపీ ఇంకా సిద్ధం కాలేదని న్యాయవాదులకు డివిజన్ బెంచ్ సమాచారం ఇచ్చింది.దీంతో ఫిబ్రవరి 5న కేసులో తుది తీర్పు వెలువడనుంది.

## అదుపుతప్పి లోయలో పడ్డ ఆర్మీ వాహనం.. నలుగురు జవాన్లు మృతి


2 లో

న్యూస్ డెస్క్, 22 జనవరి (ఇది కద నిజం): భారీ మంచు కారణంగా ఆర్మీ వాహనం అదుపుతప్పి లోయలో పడిపోవడంతో నలుగురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ షాకింగ్ ఘటన జమ్మూ కాశ్మీర్‌లోని గుల్‌మార్గ్ సెక్టార్ సమీపంలో ఉన్న బూటాపత్రి అనే మంచు పర్వత ప్రాంతంలో చోటు చేసుకుంది. మంచు కురుస్తుండటంతో రహదారిపై వాహనం టైర్లు జారి, లోయలోకి దూసుకెళ్లినట్లు తెలుస్తుంది.

## నాలుగేళ్ల బాలిక పై అత్యాచారయత్నం


2 లో

## సరండ ఎన్‌కౌంటర్.. 15కు చేరిన మావోయిస్టుల మృతుల సంఖ్య


2 లో

## ప్రియుడి కోసం పసికందును చంపిన కిరాతక తల్లి జీవిత ఖైదు విధిస్తూ కోర్టు సంచలన తీర్పు


2 లో

## 1984 అల్లర్ల కేసు.. కాంగ్రెస్ మాజీ ఎంపీ సజ్జన్ కుమార్ విడుదలపై బాధితుల ఆవేదన



2 లో

## రాజ్యాంగ ఉల్లంఘన.. గవర్నర్ తీరుపై నిప్పులు చెరిగిన సీఎం సిద్దరామయ్య


2 లో

## మేడారం భక్తులకు గుడ్‌న్యూస్.. హెలికాప్టర్ సేవలు ప్రారంభం


2 లో

## ఆర్థిక ఇబ్బందులతో కుటుంబం ఆత్మహత్యాయత్నం


2 లో

## దావోస్‌లో తెలంగాణ సర్కార్ మరో విజయం

### యూపీసీ వోల్ట్‌తో బిగ్ డీల్


2 లో

న్యూస్ డెస్క్, 22 జనవరి (ఇది కద నిజం): దావోస్‌లో తెలంగాణ ప్రభుత్వం మరో విజయాన్ని సొంతం చేసుకుంది. రాష్ట్రాన్ని ఏఐ డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోనే ‘తెలంగాణ రైజింగ్’ బృందం యూపీసీ వోల్ట్ సంస్థతో ఎంవోయూను కుదుర్చుకుంది. యూపీసీ వోల్ట్ సీఈవో హాన్ డీ గ్రూట్, యూపీసీ రిన్యూవబుల్స్ ఏపీఏసీ సహ వ్యవస్థాపకుడు స్టీవెన్ జ్వాన్, యూపీసీ రిన్యూవబుల్స్ ఇండియా సీఈవో అలోక్ నిగమ్‌తో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

నెదర్లాండ్స్‌కు చెందిన యూపీసీ రిన్యూవబుల్స్ గ్రూప్, వోల్ట్ డేటా సెంటర్స్ కలిసి యూపీసీ వోల్ట్ సంస్థగా ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఈ సంస్థ భారత్ ఫ్యూచర్ సిటీలో 100 మెగావాట్ల సామర్థ్యంతో ఏఐకు అనుకూలమైన డేటా సెంటర్ నెలకొల్పనుంది. ఈ ప్రాజెక్టుకు ఐదేళ్లలో రూ.5 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ డేటా సెంటర్‌కు అవసరమైన విద్యుత్ సరఫరాకు 100 మెగావాట్ల సామర్థ్యంతో ప్రత్యేక పునరుత్పాదక విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయనుంది.

## భూ సర్వే క్రెడిట్ చోరీ..

### సీఎం చంద్రబాబుపై వైఎస్ జగన్ ఫైర్


2 లో

న్యూస్ డెస్క్, 22 జనవరి (ఇది కద నిజం): భూముల రీ-సర్వే విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. భూమండలం మీద క్రెడిట్ చోరీ చేయగలిగిన ఏకైక వ్యక్తి చంద్రబాబేనని, ఆయన రంగులు మార్చే తీరును చూస్తే ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుందని ఎద్దేవా చేశారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా పిన్నెల్లి ఘటనతో పాటు, రాష్ట్రంలో భూముల రీ-సర్వేపై చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న ప్రచారంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

పాదయాత్ర సమయంలో రీ-సర్వే ఆలోచన

‘మేం అధికారంలోకి రాకముందు రాష్ట్రంలో కనీసం సర్వేయర్లు లేరు. బ్రిటీషర్ల కాలం నాటి రికార్డులే తప్ప, ఆధునిక సాంకేతికత ఊసే లేదు. పాదయాత్ర సమయంలో రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా చూశాకే.. రీ-సర్వే ఆలోచన చేశాను.

2019 మేనిఫెస్టోలో చెప్పినట్లుగానే 2020 డిసెంబర్ 21న ఈ బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించాం. ఇది సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ గొప్ప అధ్యాయం’ అని జగన్ పేర్కొన్నారు.

## వివాహేతర సంబంధాలు పార్టీపై రుద్దే ప్రయత్నం

### పార్టీ శ్రేణులకు పవన్ కల్యాణ్ అలర్ట్



న్యూస్ డెస్క్, 22 జనవరి (ఇది కద నిజం): జనసేనపై ఎటువంటి దుష్ట శక్తుల దృష్టి సోకకుండా అప్రమత్తంగా కాపు కాస్తున్న జన సైనికులు, వీర మహిళలు, పార్టీ నాయకులు సర్వదా ప్రశంసనీయులని ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. పార్టీకి చెందిన కొందరు నాయకులతో సమావేశమైన ఆయన, సంస్థాగత అంశాలపై కీలక దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, ఇటీవల కాలంలో వ్యక్తుల మధ్య జరుగుతున్న ఘర్షణలు, ఆర్థిక లావాదేవీలు, మానసిక బలహీనతలు, వ్యక్తిగత కుల విభేదాలను జనసేనకు ఆపాదించేందుకు కిరాయి వక్తలు, కిరాయి మాధ్యమాలు కలిసి కుయుక్తులు పన్నుతున్నాయని ఆరోపించారు. ముఖ్యంగా వివాహేతర సంబంధాల వంటి అంశాలను కూడా పార్టీపై రుద్దే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఇటువంటి దుష్ప్రచారాలను తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. రాజ్యాంగబద్ధంగా, ప్రజాసేవే పరమావధిగా జనసేన ప్రయాణం అప్రతిహతంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ ప్రయాణంలో తోడు నీడగా నిలుస్తున్న జనసేన శ్రేణులందరికీ తన కృతజ్ఞతలు తెలియజేశారు. అన్ని వేళలా పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని, సంస్థ ప్రతిష్ఠను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరి దేనని పవన్ కల్యాణ్ సూచించారు.

## భారత్‌తో త్వరలోనే భారీ వాణిజ్య ఒప్పందం

### దావోస్ వేదికగా ట్రంప్ కీలక ప్రకటన



2 లో

న్యూస్ డెస్క్, 22 జనవరి (ఇది కద నిజం): స్విట్జర్లాండ్‌లోని దావోస్ వేదికగా జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్- 2026 సదస్సులో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాల్గొన్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన భారత్-అమెరికా మధ్య జరగబోయే వాణిజ్య ఒప్పందం, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని ప్రశంసిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. మోదీపై తనకు అపారమైన గౌరవం ఉందన్నారు. ఆయన తనకు మంచి స్నేహితుడు మాత్రమే కాదు, ఒక అద్భుతమైన నాయకుడని కితాబిచ్చారు.ఇరు దేశాల మధ్య ఉన్న సంబంధాలు మోదీ నాయకత్వంలో మరింత బలోపేతం అయ్యాయని ఆయన పేర్కొన్నారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం గురించి ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు.

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం



# గ్రూప్-1పై నియామకాలపై అదే సస్పెన్స్.. హైకోర్టు తీర్పు వాయిదా

మొదటి పేజీ తరువాయి

కాగా, గ్రూప్–1 పరీక్షల నిర్వహణ, కరెక్షన్, బయోమెట్రిక్ నిబంధనల అమలులో లోపాలు ఉన్నాయంటూ పలువురు అభ్యర్థులు గతంలో హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన సింగిల్ బెంచ్, గ్రూప్–1 ఫలితాలను రద్దు చేస్తూ సంచలన తీర్పునిచ్చింది. అంతేకాకుండా, జవాబు పత్రాలను తిరిగి మూల్యాంకనం చేయాలని లేదా అవసరమైతే పరీక్షను మళ్లీ నిర్వహించాలని ఆదేశిస్తూ అప్పట్లో నియామకాలపై స్టే విధించింది.

అనంతరం సింగిల్ బెంచ్ తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ), ఎంపికైన అభ్యర్థులు డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేశారు. ఈ క్రమంలోనే ప్రధాన న్యాయమూర్తి (సీజే) ధర్మాసనం సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను ఎత్తివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ప్రభుత్వం వేగంగా స్పందించి, ఎంపికైన 562 మంది అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేసింది. అయితే, ఈ నియామకాలు కోర్టు ఇచ్చే తుది తీర్పునకు లోబడి ఉంటాయని ధర్మాసనం అప్పుడే స్పష్టం చేసిన విషయం తెలిసిందే. అయితే, ఇప్పటికే ఉద్యోగాల్లో చేరిన అభ్యర్థుల నియామకాలు సుస్థిరం అవుతాయా..? మూల్యాంకనం, బయోమెట్రిక్ ఓఎంఆర్ షీట్లపై వచ్చిన ఆరోపణలను కోర్టు పరిగణనలోకి తీసుకుంటుందా అనే విషయం 562 మంది గ్రూప్–2 అభ్యర్థుల భవితవ్యంతో ముడిపడి ఉంది.

# భారత్‌తో త్వరలోనే భారీ వాణిజ్య ఒప్పందం దావోస్ వేదికగా ట్రంప్ కీలక ప్రకటన

మొదటి పేజీ తరువాయి

తాము భారత్‌తో ఒక అద్భుతమైన ఒప్పందాన్ని కుదుర్చుకోబోతున్నాం. దీనిపై చర్చలు తుది దశకు చేరుకున్నాయని అన్నారు. ఈ ఒప్పందం ఇరు దేశాల ఆర్థిక వ్యవస్థలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని కామెంట్ చేశారు.

వ్యూహాత్మక భాగస్వామ్యం..

ప్రపంచ దేశాలతో వాణిజ్యపరమైన సవాళ్లు ఉన్నప్పటికీ, భారత్‌ను అమెరికా ఒక నమ్మకమైన మరియు వ్యూహాత్మక భాగస్వామిగా చూస్తోందని ట్రంప్ స్పష్టం చేశారు. 2030 నాటికి ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా ఈ కొత్త ఒప్పందం ఉండబోతోందని సమాచారం. కాగా, గతంలో కొన్ని సుంకాల విషయంలో విభేదాలు వచ్చినప్పటికీ, ట్రంప్ తాజా వ్యాఖ్యలతో ఆ అడ్డంకులు తొలగిపోయి, త్వరలోనే చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# నాలుగేళ్ల బాలిక పై అత్యాచారయత్నం

న్యూస్ డెస్క్, 22 జనవరి (ఇది కద నిజం): కామారెడ్డి జిల్లాలోని రామారెడ్డి మండలంలోని ఓ గ్రామంలో నాలుగేళ్ల బాలిక పై అత్యాచారయత్నం జరిగినట్టు సమాచారం. గ్రామానికి చెందిన చిన్నారి బుధవారం అంగన్ వాడికీ వెళ్తుండగా.. అదే గ్రామానికి చెందిన ఓ 20 ఏళ్ల యువకుడు చిన్నారిని ఇంట్లోకి తీసుకెళ్లి అత్యాచారయత్నం చేసినట్టు సమాచారం. అంగన్ వాడీ టీచర్, ఆయా చిన్నారి కోసం వెళ్లగా.. సదరు యువకుడు బాలికను ఇంట్లోకి తీసుకెళ్లినట్టుగా గ్రామస్తులు గుర్తించారు. ఆ యువకుడి ఇంటి తలుపులు తెరిచి ఇంట్లో ఉన్న చిన్నారినీ తీసుకెళ్లి పోలీసులకు సమాచారం అందించినట్టు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# సరండ ఎన్‌కౌంటర్.. 15కు చేరిన మావోయిస్టుల మృతుల సంఖ్య

న్యూస్ డెస్క్, 22 జనవరి (ఇది కద నిజం): జార్ఖండ్ రాష్ట్రం పశ్చిమ సింగ్‌భూమ్ జిల్లాలోని కిరిబురు, ఛోటానాగ్ర పోలీస్ స్టేషన్ల పరిధిలోని సారండ అటవీ ప్రాంతంలో గురువారం తెల్లవారుజాము నుంచి భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య భీకర ఎదురుకాల్పులు కొనసాగుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ ఎన్‌కౌంటర్‌లో 15 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. మృతుల్లో మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడు పతిరామ్ మాంఝీ కూడా ఉన్నట్లుగా నేషనల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఆయనపై ఏకంగా రూ.5 కోట్ల రివార్డు ఉందని భద్రతా బలగాలు వెల్లడించాయి.

ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతానికి చేరుకున్న పోలీసులు భారీగా ఆయుధాలు, విప్లవ సాహిత్యంతో పాటు పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. జార్ఖండ్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ కోబ్రా 209 బెటాలియన్ దళాలు సంయుక్తంగా ఈ కూంబింగ్ నిర్వహిస్తున్నాయి.

# అదుపుతప్పి లోయలో పడ్డ ఆర్మీ వాహనం.. నలుగురు జవాన్లు మృతి

న్యూస్ డెస్క్, 22 జనవరి (ఇది కద నిజం): భారీ మంచు కారణంగా ఆర్మీ వాహనం అదుపుతప్పి లోయలో పడిపోవడంతో నలుగురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ షాకింగ్ ఘటన జమ్మూ కాశ్మీర్‌లోని గుల్‌మార్గ్ సెక్టార్ సమీపంలో ఉన్న బూటాపత్రి అనే మంచు పర్వత ప్రాంతంలో చోటు చేసుకుంది. మంచు కురుస్తుండటంతో రహదారిపై వాహనం టైర్లు జారి, లోయలోకి దూసుకెళ్లినట్లు తెలుస్తుంది. ఈ విషాద సంఘటన గురువారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో చోటు చేసుకోగా.. తీవ్ర గాయాలతో నలుగురు జవాన్లు సంఘటన స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. అలాగే మరో ముగ్గురు జవాన్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను రెస్క్యూ టీమ్స్ వెలికితీసి ఆసుపత్రికి తరలించాయి. మరణించిన జవాన్ల కుటుంబాలకు సైన్యం, కేంద్ర ప్రభుత్వం సంతాపం ప్రకటించాయి. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణకు ఆర్మీ ఆదేశించింది.

# ప్రియుడి కోసం పసికందును చంపిన కిరాతక తల్లి



న్యూస్ డెస్క్, 22 జనవరి (ఇది కద నిజం): కేరళలో వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని కన్న ప్రేమను మరిచి ఏడాదిన్నర వయసున్న కుమారుడిని అత్యంత క్రూరంగా హత్య చేసిన తల్లికి ఊహించని షాక్ తగిలింది. కన్న బిడ్డను హతమార్చినందుకు శరణ్యకు కేరళలోని కన్నూరు కోర్టు జీవిత ఖైదు విధించింది. 2020లో జరిగిన ఈ దారుణ ఘటనలో శరణ్య తన చిన్నారిని సముద్రం ఒడ్డున ఉన్న రాళ్లపైకి (సీవాల్) విసిరి ప్రాణాలు తీసింది. ఈ కేసులో ఆమెను ఏకైక దోషిగా నిర్ధారించిన న్యాయస్థానం, కఠిన కారాగార శిక్షతో పాటు లక్ష రూపాయల జరిమానాను విధిస్తూ సంచలన తీర్పు వెలువరించింది.

అయితే, ఈ కేసులో రెండో నిందితుడిగా ఉన్న ఆమె ప్రియుడు నితిన్‌ను మాత్రం కోర్టు నిర్దోషిగా విడుదల చేసింది. నితిన్‌కు వ్యతిరేకంగా తగిన ఆధారాలు లేవనే కారణంతో కోర్టు అతడిని విడిచిపెట్టగా, జనవరి 19న శరణ్యను ప్రధాన నిందితురాలిగా ఖరారు చేసింది. స్వార్థం కోసం కన్నబిడ్డనే పొట్టనబెట్టుకున్న ఈ కిరాతక తల్లి ఉదంతం అప్పట్లో దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. సుదీర్ఘ విచారణ అనంతరం బాధితుడికి న్యాయం జరిగినట్లైందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# దావోస్‌లో తెలంగాణ సర్కార్ మరో విజయం.. యూపీసీ వోల్ట్‌తో బిగ్ డీల్

న్యూస్ డెస్క్, 22 జనవరి (ఇది కద నిజం): దావోస్‌లో తెలంగాణ ప్రభుత్వం మరో విజయాన్ని సొంతం చేసుకుంది. రాష్ట్రాన్ని ఏఐ డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోనే 'తెలంగాణ రైజింగ్' బృందం ఇవాళ యూపీసీ వోల్ట్ సంస్థతో ఎంవోయూను కుదుర్చుకుంది. యూపీసీ వోల్ట్ సీఈవో హాన్ డీ గ్రూట్, యూపీసీ రిన్యూవబుల్స్ ఏపీఏసీ సహ వ్యవస్థాపకుడు స్టీవెన్ జ్వాన్, యూపీసీ రిన్యూవబుల్స్ ఇండియా సీఈవో అలోక్ నిగమ్‌తో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

నెదర్లాండ్స్‌కు చెందిన యూపీసీ రిన్యూవబుల్స్ గ్రూప్, వోల్ట్ డేటా సెంటర్స్ కలిసి యూపీసీ వోల్ట్ సంస్థగా ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఈ సంస్థ భారత్ ఫ్యూచర్ సిటీలో 100 మెగావాట్ల సామర్థ్యంతో ఏఐకు అనుకూలమైన డేటా సెంటర్ నెలకొల్పనుంది. ఈ ప్రాజెక్టుకు ఐదేళ్లలో రూ.5 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ డేటా సెంటర్‌కు అవసరమైన విద్యుత్ సరఫరాకు 100 మెగావాట్ల సామర్థ్యంతో ప్రత్యేక పునరుత్పాదక విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణ దశలోనే 3 వేల మందికి పైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. డేటా సెంటర్ ప్రారంభమైన తర్వాత మరో 800 మందికి ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలంగాణ రైజింగ్ బృందం తెలిపింది.

ఈ సందర్భంగా సీఎ రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దడంలో ఆధునిక డిజిటల్ మౌలిక వసతులు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు అభివృద్ధిని సాధించడమే రాష్ట్ర లక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. అధునాతన ఏఐ డేటా సెంటర్ల ఏర్పాటుకు అవసరమైన ప్రోత్సాహకాలు, సౌకర్యాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. నెట్ జీరో సిటీ అభివృద్ధే తెలంగాణ విజన్ లో భాగమని అన్నారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# 1984 అల్లర్ల కేసు.. కాంగ్రెస్ మాజీ ఎంపీ సజ్జన్ కుమార్ విడుదలపై బాధితుల ఆవేదన

న్యూస్ డెస్క్, 22 జనవరి (ఇది కద నిజం): 1984లో జరిగిన సిక్కు వ్యతిరేక అల్లర్లు దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఢిల్లీలోని జనక్‌పురి, వికాస్‌పురి ప్రాంతాల్లో హింసను ప్రేరేపించారని కాంగ్రెస్ మాజీ ఎంపీ సజ్జన్ కుమార్ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అయితే ఎవరూ ఊహించని విధంగా ఈ రోజు కోర్టు అతనిని నిర్దోషిగా విడుదల చేసింది. ఈ తీర్పుపై అల్లర్ల బాధితులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతిని, ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. న్యాయం జరుగుతుందని దశాబ్దాలుగా వేచి చూస్తున్న తమకు ఈ తీర్పు కోలుకోలేని దెబ్బ అని వారు వాపోతున్నారు.

"మాకు న్యాయం జరుగుతుందని ఆశించాం.. గత 42 ఏళ్లుగా ఈ కేసు కోసం పోరాడుతున్నాం. నా కళ్ల ముందే నా తండ్రిని సజీవ దహనం చేశారు. ఆనాడు సిక్కులు చేసిన తప్పేంటి? ఇన్ని ఏళ్లు గడిచినా ప్రభుత్వం మాకు ఎందుకు న్యాయం చేయడం లేదు?" అంటూ ఒక బాధితురాలు కన్నీటి పర్యంతమయ్యారు. నిందితులకు తగిన శిక్ష పడుతుందని ఆశించిన కుటుంబాలకు ఈ నిర్దోషిత్వ తీర్పు తీవ్ర అన్యాయమని, చట్టం పై నమ్మకం సడలిపోతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# రాజ్యాంగ ఉల్లంఘన.. గవర్నర్ తీరుపై నిప్పులు చెరిగిన సీఎం సిద్ధరామయ్య

న్యూస్ డెస్క్, 22 జనవరి (ఇది కద నిజం): కర్ణాటక అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభంలో గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోట్ సభలో ప్రసంగించకుండానే వాకౌట్ చేశారు. దీంతో ఆయన తీరుపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తీవ్రంగా మండిపడ్డారు. ప్రతి ఏటా అసెంబ్లీలో ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించడం రాజ్యాంగ నిబంధన అని, అయితే మంత్రి మండలి ఆమోదించిన ప్రసంగ పాఠాన్ని కాదని, గవర్నర్ తాను సొంతంగా తయారు చేసుకున్న ప్రసంగాన్ని చదవడం అత్యంత దురదృష్టకరమని ఆయన ధ్వజమెత్తారు. గవర్నర్ చర్య భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 176, 163లను స్పష్టంగా ఉల్లంఘించడమేనని, ఆయన తన రాజ్యాంగబద్ధమైన విధులను విస్మరించారని సిద్ధరామయ్య విమర్శించారు.

గవర్నర్ అనుసరించిన ఈ వైఖరిని నిరసిస్తూ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిరసనలకు సిద్ధమవుతోంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో కేబినెట్ నిర్ణయాలకు లోబడి ఉండాల్సిన గవర్నర్, నియమాలకు విరుద్ధంగా వ్యవహరించడంపై చట్టపరమైన చర్యలు తీసుకునే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ వ్యవహారంపై అత్యున్నత న్యాయస్థానాన్ని (సుప్రీంకోర్టు) ఆశ్రయించే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నామని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. ఈ అనూహ్య పరిణామం కర్ణాటక రాజకీయాల్లో రాజ్యాంగ సంక్షోభానికి దారితీసేలా కనిపిస్తుంది.

# భూ సర్వే క్రెడిట్ చోరీ.. సీఎం చంద్రబాబుపై వైఎస్ జగన్ ఫైర్



న్యూస్ డెస్క్, 22 జనవరి (ఇది కద నిజం): భూముల రీ–సర్వే విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. భూమండలం మీద క్రెడిట్ చోరీ చేయగలిగిన ఏకైక వ్యక్తి చంద్రబాబేనని, ఆయన రంగులు మార్చే తీరును చూస్తే ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుందని ఎద్దేవా చేశారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా పిన్నెల్లి ఘటనతో పాటు, రాష్ట్రంలో భూముల రీ–సర్వేపై చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న ప్రచారంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

పాదయాత్ర సమయంలో రీ–సర్వే ఆలోచన

'మేం అధికారంలోకి రాకముందు రాష్ట్రంలో కనీసం సర్వేయర్లు లేరు. బ్రిటీషర్ల కాలం నాటి రికార్డులే తప్ప, ఆధునిక సాంకేతికత ఊసే లేదు. పాదయాత్ర సమయంలో రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా చూశాకే.. రీ–సర్వే ఆలోచన చేశాను. 2019 మేనిఫెస్టోలో చెప్పినట్లుగానే 2020 డిసెంబర్ 21న ఈ బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించాం. ఇది సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ గొప్ప అధ్యాయం' అని జగన్ పేర్కొన్నారు.

టెక్నాలజీతో చెక్.. ట్యాంపరింగ్‌కు నో చాన్స్

గతంలో ఎన్నడూ లేని విధంగా యూరప్, అమెరికాలో ఉపయోగించే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సర్వే ఆఫ్ ఇండియాతో (2020 డిసెంబర్ 9న) ఒప్పందం కుదుర్చుకుని మరీ ఈ ప్రాజెక్టును చేపట్టామని జగన్ గుర్తు చేశారు. 'భూ రికార్డులను ఎవరూ ట్యాంపర్ చేయలేని విధంగా తీర్చిదిద్దాం. రైతుల చేతికి క్యూఆర్ (ఞ=) కోడ్‌తో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలను అందించాం. ప్రభుత్వమే పూచీకత్తుగా ఉంటూ శాశ్వత భూ హక్కు పత్రాలను జారీ చేశాం. గ్రామ సచివాలయాల్లోనే రికార్డులు అందుబాటులో ఉండేలా విప్లవాత్మక మార్పులు తెచ్చాం' అని ఆయన వివరించారు.

నాలుగు సార్లు సీఎంగా ఉండి ఏం చేశారు?

నాలుగు సార్లు సీఎంగా ఉండి ఏం చేశారు? ముఖ్యమంత్రి పదవీ కాలంలో ఏనాడైనా రైతుల భూ సమస్యల గురించి ఆలోచించారా అని జగన్ ప్రశ్నించారు. '80 ఏళ్ల వయసులో ఉన్న చంద్రబాబుకు రైతుల సమస్యలు తీర్చాలన్న ఆలోచన ఏనాడూ రాలేదు. కేవలం భూములను 22–ఏ (నిషేధిత జాబితా)లో పెట్టడం మాత్రమే ఆయనకు తెలుసు. సవాలక్ష భూ సమస్యలకు ఏకైక పరిష్కార మార్గంగా మేము రీ–సర్వే చేపడితే.. ఇప్పుడు దాన్ని తన ఖాతాలో వేసుకోవడానికి చంద్రబాబు ఆరాటపడుతున్నారు' అని జగన్ విమర్శించారు. సమగ్ర సర్వే విషయంలో తాము సృష్టించిన రికార్డులను ఎవరూ చెరిపివేయలేరని ఆయన స్పష్టం చేశారు.

# 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌కు గ్లోబల్ మద్దతు

మొదటి పేజీ తరువాయి




మూసీ ప్రక్షాళనలో టాటా గ్రూప్ భాగస్వామ్యం..

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు' లో భాగస్వామి కావడానికి టాటా గ్రూప్ ముందుకు రావడం విశేషం. రాజస్థాన్ , మహారాష్ట్రలో నీటి వనరుల పునరుద్ధరణలో తమకు ఉన్న అపారమైన అనుభవాన్ని ఈ సందర్భంగా టాటా చైర్మన్ గుర్తు చేశారు. కేవలం నదిని శుభ్రం చేయడమే కాకుండా.. మూసీ పరివాహక ప్రాంతాన్ని ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రంగా మార్చే ప్రణాళికలో ప్రభుత్వంతో కలిసి పని చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

హైదరాబాద్‌లోని క్రీడా మైదానాలను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దేందుకు టాటా గ్రూప్ సహాయం చేయనుంది. ముఖ్యంగా 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ' ఏర్పాటు, 2036 ఒలింపిక్స్ లక్ష్యంగా మౌలిక వసతుల కల్పనలో భాగస్వామ్యానికి చంద్రశేఖరన్ సుముఖత వ్యక్తం చేశారు. అలాగే.. భద్రాచలం, మేడారం, వేములవాడ వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో అంతర్జాతీయ స్థాయి హోటళ్లు, రిసార్టులను నిర్మించేందుకు టాటా గ్రూప్ ఆసక్తి కనబరిచింది.

దావోస్ సదస్సులో దక్కిన భారీ పెట్టుబడులు..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం జరిపిన చర్చల ఫలితంగా సుమారు రూ. 19,500 కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. వాటిలో రష్మి గ్రూప్.. రూ. 12,500 కోట్ల భారీ పెట్టుబడితో తెలంగాణలో స్టీల్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా దాదాపు 12,000 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. న్యూక్లియర్ ప్రొడక్ట్స్ (స్లోవేకియా).. రూ. 6,000 కోట్లతో క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టును నిర్మించేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఇది రాష్ట్ర విద్యుత్ అవసరాలకు పెద్ద ఊతంగా నిలవనుంది.

సర్గడ్ కంపెనీ (అమెరికా).. రూ. 1,000 కోట్ల పెట్టుబడితో విమానాల నిర్వహణ , మరమ్మతుల కేంద్రం ఏర్పాటు చేయనుంది. లోరియల్.. హైదరాబాద్‌లో ప్రపంచంలోనే మొట్టమొదటి 'బ్యూటీ–టెక్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్'ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. బ్లేజ్ సంస్థ.. కాలిఫోర్నియాకు చెందిన ఈ సంస్థ తన పరిశోధన మరియు అభివృద్ధి కేంద్రాన్ని హైదరాబాద్‌లో విస్తరించనుంది.

తెలంగాణ రైజింగ్ – 2047 విజన్..

ఈ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'తెలంగాణ రైజింగ్ 2047' డాక్యుమెంట్‌ను ప్రపంచ పారిశ్రామిక వేత్తలకు వివరించారు. ఐటీ, కృత్రిమ మేధస్సు (ఏఐ), లైఫ్ సైన్సెస్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టాలీవుడ్ స్టార్ చిరంజీవి కూడా పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్రతి ఏటా జూలైలో హైదరాబాద్‌లో 'వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ ఫాలో–అప్' సదస్సు నిర్వహించాలన్న ముఖ్యమంత్రి ప్రతిపాదనకు గ్లోబల్ బిజినెస్ లీడర్లు మద్దతు పలికారు.

# మేడారం భక్తులకు గుడ్‌న్యూస్.. హెలికాప్టర్ సేవలు ప్రారంభం

న్యూస్ డెస్క్, 22 జనవరి (ఇది కద నిజం)మేడారం జాతరకు వచ్చే భక్తులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. తెలంగాణ టూరిజం శాఖ ఆధ్వర్యంలో మేడారం జాతర సందర్భంగా హెలికాప్టర్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. భక్తుల సౌకర్యార్థం పడిగాపూర్ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుంచి హెలికాప్టర్ జాయ్ రైడ్స్ నిర్వహించనున్నారు. ఈ రైడ్స్ ద్వారా భక్తులు సుమారు 6 నుంచి 7 నిమిషాల పాటు మేడారం జాతరను విహంగ వీక్షణం చేసే అవకాశం ఉంటుంది. ఒక్కో వ్యక్తికి రూ.4,800 చార్జీగా నిర్ణయించారు.

ఈ నెల 31వ తేదీ వరకు..

అలాగే హన్మకొండ నుంచి మేడారం వరకు రానుపోను ప్రయాణానికి రూ.35,999గా ఛార్జీలు నిర్ణయించినట్లు అధికారులు సమాచారం. తాడ్వాయి మండలం ఎలుబాక ప్రాంతం నుంచి మేడారం పరిసరాలను ఏరియల్ వ్యూలో వీక్షించేలా హెలికాప్టర్ సేవలు అందించనున్నారు. ఈ నెల 31వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5:20 గంటల వరకు హెలికాప్టర్ రైడ్స్ అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు వెల్లడించారు. మేడారం జాతరకు వచ్చే భక్తులకు ఈ సేవలు మరింత ఆకర్షణగా నిలవనున్నాయి.

# ఆర్థిక ఇబ్బందులతో కుటుంబం ఆత్మహత్యాయత్నం



న్యూస్ డెస్క్, 22 జనవరి (ఇది కద నిజం): ఆర్థిక ఇబ్బందులతో కుటుంబం ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం సంచలనంగా మారింది. ఈ విషాద ఘటన హైదరాబాద్ నగరంలోని కూకట్‌పల్లి పరిధిలో చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులే ఈ దారుణ నిర్ణయానికి కారణమని తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే.. కూకట్‌పల్లిలో నివాసముంటున్న ఒక కుటుంబం, అప్పుల బాధ తాళలేక బలవన్మరణానికి సిద్ధమైంది.

ముందుగా అందరూ కలిసి నిద్రమాత్రలు మింగారు ఆ తర్వాత తమ చేతుల మణికట్టును కోసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించారు. ఈ ఘటనలో కుటుంబంలోని ఒకరు అప్పటికే ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురి పరిస్థితి అత్యంత విషమంగా ఉంది. ఇది గమనించిన స్థానికులు, సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు, క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారు మృత్యువుతో పోరాడుతున్నారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. మధ్యతరగతి కుటుంబాల్లో పెరుగుతున్న ఆర్థిక భారాలు ఇలాంటి విషాదాలకు దారితీయడం పై సర్వత్రా ఆవేదన వ్యక్తమవుతోంది.

# తిరుపతిలో 13 నెలల పాప కిడ్నాప్ కేసులో ట్విస్ట్..



న్యూస్ డెస్క్, 22 జనవరి (ఇది కద నిజం) ఏపీలోని తిరుపతిలో కిడ్నాప్ కలకలం రేపింది. తిరుపతిలో 13 నెలల పాప కిడ్నాప్ అయిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతల చేను స్టార్ లైట్ బిల్డింగ్ సమీపంలో ఈ కిడ్నాప్ ఘటన చోటు చేసుకుంది. వీధిలో ఆడుకుంటున్న జయశ్రీ (13 నెలల) అపహరణకు గురైంది.

ఎంత వెతికినా జయశ్రీ కనిపించలేదు. దీంతో కుటుంబ సభ్యులు, స్థానికులను సంప్రదించారు. అయినా జయశ్రీ జాడ దొరుకలేదు. దీంతో జయశ్రీ తల్లి సుజిత్రా ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇక బాధితురాలు ఇంటి పక్కనే ఉన్న మారెమ్మ, మురుగన్ భార్యాభర్తలు అపహరించినట్లు సీసీ ఫుటేజ్ ద్వారా గుర్తించారు పోలీసులు. ఆ నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక టీం ఏర్పాటు చేసిన ఈస్ట్ సీఐ శ్రీనివాసులు...గాలిస్తున్నట్లు తెలిపారు. తమిళనాడు రాష్ట్రం వేలూరు సమీపంలో కిడ్నాపర్లు ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడంతో పరిసర ప్రాంతాల్లో గాలిస్తున్నారు పోలీసులు.

# తొలగనున్న వెంకట్ సాయి నగర్ వాసుల కష్టాలు



ఇది కద నిజం:రామంతపూర్ డివిజన్ పరిధిలోని వెంకట్ సాయి నగర్‌లో నూతనంగా కల్వర్టు నిర్మాణ పనులను రానున్న రెండుమూడు రోజుల్లో ప్రారంభించనున్నట్లు కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు తెలిపారు. గత నెలలో రూ.34 లక్షల 50 వేల వ్యయంతో కల్వర్టు నిర్మాణానికి పరిపాలనా అనుమతులు మంజూరైనప్పటికీ, కొన్ని సాంకేతిక కారణాల వల్ల పనులు ప్రారంభించలేకపోయామని, ఆ సమస్యలు పరిష్కారమైందున త్వరలోనే పనులు మొదలుపెట్టనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ, కాలనీ వాసుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరో కల్వర్టు నిర్మాణానికి కూడా త్వరలోనే అనుమతులు తీసుకొని పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో డి ఈ వినీల్ గౌడ్, ఏఈ శ్వేత, వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్, బీజేపీ మహిళా నాయకురాలు కీర్తి ముదిరాజ్‌తో పాటు ఇతరులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల్లో సమన్వయ కమిటీదే కీలక పాత్ర

● పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్



ఇది కద నిజం,హైదరాబాద్: గాంధీ భవన్‌లో టీపీసీసీ ఎలక్షన్ కమిషన్ కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశం కమిటీ అధ్యక్షులు పులిపాటి రాజేష్ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారు ముఖ్య అతిథిగా హాజరై, కమిటీ సభ్యులకు రాబోయే ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. రాబోయే మున్సిపల్ మరియు కార్పొరేషన్ ఎన్నికల్లో ఈ కో-ఆర్డినేషన్ కమిటీ అత్యంత కీలక బాధ్యతలను పోషించాల్సి ఉంటుందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. కమిటీ సభ్యులందరూ జిల్లా అధ్యక్షులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ, ప్రతి జిల్లాలో ఇద్దరు లేదా ముగ్గురు పార్టీ ప్రతినిధులను ప్రత్యేకంగా నియమించుకోవాలని సూచించారు. తద్వారా ఎన్నికలకు సంబంధించిన వ్యవహారాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యులు ఎస్. జగదీశ్వర్, తనీర్ నరేందర్, కాచే శశి భూషణ్, రాఘవేందర్ గోపిశెట్టి, కసభ శ్రీనివాస్, జూలూరు దాన లక్ష్మి, రేవతి గౌడ్, డాక్టర్ లింగం గౌడ్, మరియు అచ్యుత యాదవ్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తామని ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ పులిపాటి రాజేష్ కుమార్ పునరుద్ఘాటించారు.

# రేపు తెలంగాణ భవన్‌కు భారీగా తరలిరావాలి

● పార్టీ శ్రేణులకు బి.ఆర్.ఎస్ పిలుపు

ఇది కద నిజం,హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో సి.ఐ.టి నోటీసుల నేపథ్యంలో, బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాజీ మంత్రి టి. రామారావు ఈ నెల 23వ తేదీ (శుక్రవారం) ఉదయం 11:00 గంటలకు విచారణకు హాజరుకానున్నారు. ఈ క్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో తరలిరావాలని పార్టీ కేంద్ర కార్యాలయం పిలుపునిచ్చింది. శుక్రవారం ఉదయం 9:00 గంటలకే బంజారాహిల్స్‌లోని తెలంగాణ భవన్‌కు చేరుకోవాలని పార్టీ నాయకత్వం విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మాజీ ప్రజాప్రతినిధులు, జిల్లా అధ్యక్షులు, జెడ్పీ మాజీ చైర్మన్లు, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులతో పాటు కార్పొరేటర్లు మరియు ముఖ్య నాయకులందరూ పాల్గొనాలని సూచించింది. తనపై వస్తున్న ఆరోపణలు మరియు విచారణను ఎదుర్కొనేందుకు సిద్ధమైన కేటీఆర్కి సంఘీభావం తెలిపేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ శ్రేణులు, అభిమానులు సమయానికి తెలంగాణ భవన్‌కు చేరుకుని తమ మద్దతు తెలపాలని బి.ఆర్.ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో కోరింది.

# పేదల భూములు చట్టవిరుద్ధంగా లాక్కుంటున్న రేవంత్ సర్కార్




● ఈశా ఫౌండేషన్ ఫ్యూచర్ సిటీలో పెట్టొచ్చు కదా?

● కేసిఆర్ ధనవంతులను చేయాలని చూస్తే,రేవంత్ అడ్డాకూలీలుగా మారుస్తున్నారు

● బలవంతంగా లాక్కుంటే,లగచర్ల స్పూర్తితో పోరాడుతం

ఇది కద నిజం:ల్యాండ్ పూలింగ్ పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చట్ట విరుద్ధంగా పేదల భూములను లాక్కుంటుందని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. భూములు ఎందుకోసం తీసుకుంటున్నారు, ఏం కంపెనీలు పెడతారు,ఎలాంటి అభివృద్ధి చేస్తారో చెప్పకుండా పేదలను మోసం చేసి అన్యాయంగా విలువైన భూములను ఆక్రమించాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి ప్రజా ప్రయోజనాలు లేనపుడు ప్రభుత్వం పేదల భూములు సేకరించడం చట్టవిరుద్ధమన్నారు. షాబాద్ మండలంలోని రేగడిదొస్వాడ,మక్తగూడెం,తాళ్లపల్లి,తిమ్మారెడండిగూడెం గ్రామాలకు చెందిన ఎస్సీల అసైన్డ్ భూములు బలవంతంగా లాక్కోవడాన్ని వ్యతిరేకిస్తూ జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈశా ఫౌండేషన్ కోసం భూములు ఇవ్వడానికి పేదల భూములే దొరికాయా? అందుకోసం ఫ్యూచర్ సిటీలో 100 ఎకరాలు కేటాయించవచ్చు కదా అని నిలదీశారు. ధనవంతులు విశ్రాంతి తీసుకోవడానికి నిర్మించే ఆశ్రమాల కోసం పేద ఎస్సీల భూములు కావాలా అంటూ నిలదీశారు. రేవంత్ రెడ్డి మేము భూస్వాములమేనని చెప్పుకున్నారు,మరి వాళ్ల భూములను ఈశా ఫౌండేషన్ వారికి ఇవ్వొచ్చు కదా అని ప్రశ్నించారు. ఈశా ఫౌండేషన్ వల్ల ఇక్కడి పేదలకు జరిగే లాభం ఏంటని అడిగారు. పేదలకు ఉద్యోగాలిస్తారా,చదువు చెప్తారా? హాస్పిటల్ నిర్మిస్తారా అంటూ ధ్వజమెత్తారు.దానివల్ల పేదలకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు.

చేవెళ్ల సాక్షిగా మల్లిఖార్జున ఖర్గే సమక్షంలో, పేదల అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చాక, లగచర్లలో అల్లుడి ఫార్మా కంపెనీ కోసం గిరిజనుల భూమిని లక్కోవాలని చూశారని, ఇపుడు సద్గురు బాబా కోసం రేవంత్ బాబా ఎస్సీల భూములు లాక్కోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. కేసిఆర్ పేదలను పుట్టినప్పటి నుండి కేసిఆర్ కిట్ ఇచ్చి,గురుకులాలు పెట్టి డాక్టర్లను తయారు చేసి, పేదలకు మూడు ఎకరాల భూమి ఇచ్చి,దళిత బంధుతో వ్యాపారస్తులుగా తయారు చేయాలని చూశారన్నారు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం పేదల భూములు లాక్కొని నిరాశ్రయులను చేసి,అడ్డా కూలీలుగా మార్చాలని చూస్తున్నారని విమర్శించారు. కంపెనీలు పెట్టుకోవడానికి హైదరాబాద్ చుట్టుపక్కల వేల ఎకరాల భూమి అందుబాటులో ఉన్నా,రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీల భూమిని లాక్కొని వారి పొట్టకొట్టాలని చూస్తున్నారన్నారు. కంపెనీల కోసం కేటాయించిన భూములను హిల్ట్ పాలసీ కింద తక్కువ ధరకు అమ్ముకోవాలని చూస్తున్నారన్నారు. ఎన్నికల ముందు మాయమాటలు చెప్పి,అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డి సెక్రటేరియట్ లో పెట్టే ప్రతి సంతకం, పేదలకు వ్యతిరేకంగానే చేస్తున్నారన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ,మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఒడిషాలో బొగ్గు కాంట్రాక్టు కోసం మహిళా ఐఏఎస్ అధికారిని గురించి చెడుగా ప్రచారం చేశారన్నారు. దీనిని ప్రశ్నించినందుకు,గోదావరి,కృష్ణా జలాల్లో తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరుగుతుందని మాట్లాడినందుకు మాజీ మంత్రి హరీష్ రావుకు నోటీసులు ఇచ్చి, 9 గంటల పాటు విచారణ పేరుతో వేధించారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఎస్సీ ఎస్టీల అసైన్డ్ భూములకు పట్టా బుక్ జారీచేసి,పేదలకు భూములపై సర్వ హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. వెంటనే షాబాద్ మండలంలోని రేగడిదోస్వాడలో భూమి సేకరణకు ప్రయత్నం చేస్తే, లగచర్ల స్పూర్తిగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం, భూమి మార్కెట్ విలువకు 3 రెట్లు నష్టపరిహారం చెల్లించాలన్నారు. అంతేకాకుండా భూమికి బదులు భూమే కావాలని డిమాండ్ చేశారు. అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్లి పేదలకు న్యాయం జరిగేదాక పోరాడుతామన్నారు.రేగడిదోస్వాడ,మక్తగూడెం,వెంకన్నగూడెం,తాళ్లపల్లి,తిమ్మారెడ్డి గూడెం గ్రామాల భూములు ఇచ్చేది లేదని స్పష్టం చేశారు. అవసరమైతే రైతులను చంపి భూములుగా లాక్కోండన్నారు. 70 ఏళ్ల నుండి భూమిని సాగు చేస్తున్న రైతులను అకస్మాత్తుగా వెళ్లమంటే ఎలా వెళ్తారన్నారు. ప్రభుత్వం ఇలాగే మొండిగా వ్యవహరిస్తే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్,హరీష్ రావు,మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గారి సహకారంతో లగచర్ల వలే ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చారు. షాబాద్ మాజీ జడ్పిటిసి అవినాష్ రెడ్డి నాయకత్వంలో జరిగిన సమావేశంలో సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్,దేశమల్ల ఆంజనేయులు,విజయ్ ఆర్య,మాజీ సర్పంచ్ లు,ఎంపిటిసి లు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా పద్మారావు గౌడ్

● రూ. 4 లక్షల విలువైన ఎల్.ఓ.సి పత్రాల పంపిణీ



ఇది కద నిజం,సికింద్రాబాద్ : పేద ప్రజలకు వైద్య సేవలను అందుబాటులో నిలుపుతామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ తెలిపారు. పార్సీ గుట్ట కు చెందిన శ్రీనివాస్ రెడ్డి, తుకారాం గెట్ కు చెందిన అర్జున్ లు అనారోగ్యం తో సత్యమతావుతూ సికింద్రాబాద్ శాసనసభ్యులు పద్మారావు గౌడ్ ను ఆశ్రయించగా, వారికి నిమ్స్ ఆసుపత్రిలో వైద్య సేవలను అందించేందుకు వీలుగా ఒక్కొక్కరికి రు. రెండు లక్షల చొప్పున నిదులను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు చేయించి, వారికి గురువారం సీతాఫలమండీ లోని ఎమ్. ఎల్. ఏ. క్యాంపు కార్యాలయంలో ఎల్. ఓ. సి. పత్రాలను అందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సామల హేమ, రాసురి సునీత, సమన్వయకర్త రాజా సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్పెల్ బీలో సత్తా చాటిన కుక్కునూరు విద్యార్థి




ఇది కద నిజం, కుక్కునూరు: మండలంలోని పెదరాయిగూడెం గ్రామానికి చెందిన నడిపింటి రిషిక స్పెల్ బీ కాంపిటీషన్‌లో అద్భుతమైన ప్రతిభను కనబరిచి రీజనల్ స్థాయికి చేరుకుంది. పెదరాయిగూడెం ఎంపీయూపీఎస్ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న ఆ చిన్నారి బుధవారం కాకినాడలో జరిగిన జోనల్ స్థాయి పోటీల్లో పాల్గొంది. అందులో ఏడు జిల్లాల విద్యార్థులతో పోటీ పడి అమోఘమైన నైపుణ్యాన్ని ప్రదర్శించి రీజనల్ స్థాయికి చేరుకుంది. అనంతరం రిషిక రీజనల్ జాయింట్ డైరెక్టర్ నాగమణి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుంది. మారుమూల ప్రాంతం నుంచి రీజనల్ స్థాయికి చేరుకున్న రిషికతో పాటు ఆమెకు సహకరించిన స్కూల్ సిబ్బంది, మెళకువలు నేర్పిన ఉపాధ్యాయురాలు అక్కమ్మపై గ్రామస్తులు, రాజకీయ నాయకులు, విద్యా శాఖ అధికారులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

# రెండో స్థానానికి అర్జున్



ఇది కద నిజం: నెదర్లాండ్స్‌లో జరుగుతున్న టాటా స్టీల్ మాస్టర్స్ చెస్ టోర్నమెంట్‌లో భారత గ్రాండ్‌మాస్టర్ అర్జున్ ఇరిగేసి మూడు రౌండ్ల తర్వాత అగ్రస్థానాన్ని కోల్పోయాడు. 13 రౌండ్లుగా సాగే ఈ టోర్నీలో మూడు రౌండ్ల దాకా సంయుక్తంగా తొలి స్థానంలో ఉన్న అతడు.. అనిష్ గిరి (నెదర్లాండ్స్)తో జరిగిన నాలుగో రౌండ్ గేమ్‌నూ డ్రా చేసుకున్నాడు.

కానీ నీమన్ (యూఎస్), నొదిర్‌బెక్ (ఉజ్బెకిస్థాన్) తమ ప్రత్యర్థులను ఓడించడంతో ఆ ఇద్దరూ చెరో 3 పాయింట్లతో తొలి స్థానానికి దూసుకెళ్లారు. 2.5 పాయింట్లతో అర్జున్ రెండో స్థానంలో ఉన్నాడు. గుకేశ్, ప్రజ్ఞానంద మధ్య జరిగిన గేమ్ కూడా డ్రాగా ముగిసింది.

# వార్డు కార్యాలయం భవనాన్ని త్వరగా నిర్మించాలి



ఇది కద నిజం,సికింద్రాబాద్ : నామాలగుండు ప్రాంతంలో నిర్మిస్తున్న జీ. హెచ్. ఏం. సి. కొత్త వార్డు కార్యాలయం భవన సముదాయాన్ని త్వరగా నిర్మించి ప్రజలకు అందుబాటులో ఉంచాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు. గురువారం జీ. హెచ్. ఏం. సి. అధికారులతో కలిసి వార్డు కార్యాలయం నిర్మాణం పనులను పద్మారావు గౌడ్ తనిఖీ చేశారు. రూ. రెండు కోట్ల ఖర్చుతో చేపడుతున్న ఈ కార్యాలయం నిర్మాణం పనుల్లో జాప్యం తగదని సూచించారు. నాణ్యతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. కార్పొరేటర్ సామల హేమ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్వర్ణ లత, డీ ఈ మాధవి, అధికారులు పాల్గొన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో అర్హులైన వారికి త్వరిత గతిన రేషన్ కార్డులు జారీ చేయాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు. సికింద్రాబాద్ పౌర సరఫరాల అధికారి చాముండేశ్వరి, అధికారులతో కలిసి పౌర సరఫరాల విభాగం కార్యకలాపాలను సీతాఫలమండీ కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సికింద్రాబాద్ పౌర సరఫరాల విభాగం సేవలు ప్రజలకు అందుబాటులో నిలపాలని సూచించారు. తమ కార్యాలయానికి కొత్త భవనశీ ఏర్పాటులో సహకరించాలని అధికారులు కోరారు

# కోటప్పకొండ పుణ్యక్షేత్రాన్ని దర్శించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

## శ్రీ త్రికోటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోటప్పకొండ పుణ్యక్షేత్రాన్ని సందర్శించారు. గుంటూరు జిల్లా నరసరావుపేట సమీపంలోని ప్రసిద్ధ శైవక్షేత్రం కోటప్పకొండలో ఆయన శ్రీ త్రికోటేశ్వర స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారి ఆలయానికి చేరుకున్న పవన్ కళ్యాణ్‌కు ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ స్వామివారికి అభిషేకం, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కొద్దిసేపు ధ్యానం చేసి, రాష్ట్ర ప్రజల సంక్షేమం, శాంతి, సమృద్ధి కోసం ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. ఆలయ అర్చకులు స్వామివారి ప్రసాదంతో పాటు తీర్థప్రసాదాలు అందజేశారు.

**భక్తుల నుంచి విశేష స్పందన**

ఉప ముఖ్యమంత్రి కోటప్పకొండకు వచ్చిన విషయం తెలుసుకున్న భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు. పవన్ కళ్యాణ్‌ను చూసిన భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ జై కొటేశ్వర నామస్మరణతో ఆలయ ప్రాంగణాన్ని మారుమ్రోగించారు. పలువురు భక్తులు ఆయనతో సెల్ఫీలు తీసుకోవడానికి ఆసక్తి చూపించారు.

**భద్రతా ఏర్పాట్లు**

పవన్ కళ్యాణ్ పర్యటన నేపథ్యంలో పోలీసులు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేశారు. ఆలయం చుట్టుపక్కల ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

**ఆధ్యాత్మిక కేంద్రాలపై పవన్ కళ్యాణ్ ప్రత్యేక ఆసక్తి**

పవన్ కళ్యాణ్ తరచుగా రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాలను సందర్శిస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. కోటప్పకొండ దర్శనం కూడా ఆధ్యాత్మిక సంప్రదాయాలపై ఆయనకు ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోందని రాజకీయ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి.

# హోంమంత్రి అనితను కలిసిన కానిస్టేబుల్ జయశాంతి.



విజయవాడ , జనవరి 22:- కానిస్టేబుల్ జయశాంతి ఏపీ హోంమంత్రి వంగలపూడి అనితను గురువారం ఉదయం విజయవాడలో కలిశారు. ఆమెతో కలిసి మంత్రి అనిత అల్పాహారం చేశారు. రంగంపేటకు చెందిన జయశాంతి ఇటీవల విధి నిర్వహణలో లేకపోయినా బిడ్డను చంకనెత్తుకుని ట్రాఫిక్ ను చక్కదిద్దారు. విషయం తెలుసుకున్న మంత్రి అనిత రెండ్రోజుల క్రితం ఆమెకు ఫోన్ చేసి అభినందించారు. ఆ సంభాషణలో మంత్రిని కలవాలనుందని జయశాంతి కోరారు. ఈ నేపథ్యంలోనే కానిస్టేబుల్ ను పిలిపించుకొని వారితో కలిసి అనిత అల్పాహారం చేశారు. ఆమె కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.జయశాంతి పిల్లలతో మంత్రి సరదాగా ముచ్చటించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత కానిస్టేబుల్ జయశాంతి కుటుంబ సభ్యులను సత్కరించారు. మంత్రిని కలవడం పట్ల జయశాంతి ఆనందం వ్యక్తం చేశారు.

# మునిసిపల్ ఎన్నికలపై ఈసీ సమీక్ష



నల్గొండ: మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ .. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినికి తెలిపారు. బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని హైదరాబాద్ నుండి మున్సిపల్ ఎన్నికల నిర్వహణ విషయమై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మున్సిపల్ ఎన్నికల కు అవసరమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని, మున్సిపల్ ఎన్నికలకు జిల్లాలో 475 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, రిజర్వేషన్లు అమలు చేశామని, 70 మంది ఆర్వో లు,68 మంది ఏఆర్వోలను నియమించామని, వివిధ నోడల్ టీములను ఏర్పాటు చేశామని,నోడల్అధికారుల శిక్షణ, నామినేషన్ సెంటర్లు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ,కౌంటింగ్ సెంటర్లు, సదుపాయాలు కల్పిస్తున్నామని, సీసీ కెమెరాల ఏర్పాటు, మైక్రో అబ్జర్వర్లు, సెక్టర్ అధికారుల నియామకం ఇప్పటికే పూర్తి చేశామని , శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.

బ్యాలెట్ పేపర్ ముద్రణ, పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు ,విద్యుత్తు, మూత్రశాలను ర్యాంపులు, దివ్యాంగులకు వీల్ చైర్లు ఏర్పాటు చేశామన్నారు. సమస్యాత్మక , అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు .ఎఫ్ ఎస్ టి ,ఎస్ ఎస్ టి ల. టీములకు శిక్షణ తరగతులు పూర్తి చేసామని కలెక్టర్ తెలిపారు.

అంతకుముందు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుమిదిని మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వివరాలను అప్లోడ్ చేయటం, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, వివిధ రకాల కమిటీల ఏర్పాటు వంటి అంశాలపై సూచనలు చేశారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ , స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి , దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, చండూర్ ఆర్డీవో శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్లు హాజరయ్యారు.

# బీజేపీలో చేరిన బీఆర్ఎస్ మహిళా నేత

## కాషాయం గూటికి జడ్పీ మాజీ చైర్ పర్సన్



కరీంనగర్ :రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో జరిగిన అభివృద్ధే ఎజెండాగా ప్రజల్లోకి వెళతామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో జిల్లా పరిషత్ తాజా మాజీ ఛైర్మన్, బీఆర్ఎస్ నేత కనుమల్ల విజయ గణపతి కొద్దిసేపటి క్రితం కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. విజయగణపతి దంపతులిద్దరికీ కాషాయ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వారితోపాటు జమ్మికుంటకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు బీజేపీ కండువా కప్పుకున్నారు. అనంతరం బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కరీంనగర్ కార్పొరేషన్ సహా తన పార్లమెంట్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీల్లో అంతో ఇంతో అభివృద్ధి జరిగిందంటే కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులతోనే సాధ్యమైందని తెలిపారు. స్మార్ట్ సిటీ, అమ్రుత్ 1, 2, స్వచ్ఛ భారత్ వంటి పథకాలతోపాటు 14, 15, 16వ ఆర్థిక సంఘం విడుదల చేసిన నిధులతోనే కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే రాబోయే ఎన్నికల్లో "అభివృద్ధే మా విధానం... హిందుత్వమే మా నినాదం" పేరుతో ప్రజల వద్దకు వెళతామని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేళ్లలో మున్సిపాలిటీలకు నయాపైసా ఇయ్యలేదని గుర్తు చేశారు. ఎన్నికలు వస్తున్నయని తెలియడంతో ఓట్ల కోసం అభివృద్ధి పనులకు శంకుస్థాపనల పేరుతో కాంగ్రెస్ నేతలు హడావుడి చేసేందుకు సిద్ధమయ్యారని దుయ్యబట్టారు. అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో అధికారంలో లేని బీఆర్ఎస్ పార్టీకి ఓటేసి ఏం లాభమని, గెలిచిన తరువాత పార్టీ ఫిరాయింపులకు పాల్పడతారని పేర్కొన్నారు. ప్రజలు వాస్తవాలు గమనించాలని కోరారు. బీజేపీని ఆశీర్వదించి కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు మున్సిపాలిటీల్లో అత్యధిక స్థానాల్లో గెలిపిస్తే కేంద్రం నుండి అత్యధిక నిధులు తీసుకురావడంతోపాటు సీఎస్సార్ నిధులను సైతం తీసుకొచ్చి అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, కరీంనగర్ మాజీ మేయర్ డి.శంకర్, డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, బీజేపీ జమ్మికుంట నేతలు ఆకుల రాజేందర్, పుప్పాల రఘు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రాణ సంకటంగా మారుతున్న అధికారుల నిర్లక్ష్యం... విశాఖ బీజేపీ మాజీ అధ్యక్షులు మేడపాటి రవీంద్ర



విశాఖ పట్నం, జనవరి 22 : నగర ఆహార భద్రతాధికారుల నిర్లక్ష్యం ప్రజలకు ప్రాణ సంకటంగా మారుతోందని విశాఖ నగర బీజేపీ మాజీ అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం ఆయన ఫుడ్ సేఫ్టీ అధికారుల కార్యాలయ ప్రాంగణంలో వినియోగంలోకి రాని ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ వాహనం వద్ద ఆందోళన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో క్యాన్సర్ కేసులు విపరీతంగా పెరగడానికి ఆహార కల్తీయే ప్రధాన కారణ మన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆహార తయారీ, మరియు సరఫరా కేంద్రాలపై క్రమం తప్పకుండా దాడులు చేసి కఠిన చర్యలు తీసుకుంటే కొంత వరకు ప్రస్తుత పరిస్థితిలో మార్పు వచ్చే అవకాశం ఉందన్నారు. 2024వ సంవత్సరం ఫిబ్రవరి 25వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వర్చువల్గా ఇక్కడ ఆహార తనిఖీ వాహనాన్ని, యంత్రాలను ప్రారంభించా రన్నారు. ప్రధాని ప్రారంభించి నేటికి సుమారు రెండు సంవత్సరములు కావస్తున్నప్పటికి ఆహార తనిఖీ వాహనం వినియోగం లోకి రాకపోవడం శోచనీయ మన్నారు. దీనికి అధికారులు పూర్తి శ్రద్ధ వహించి కృషి చేయాలన్నారు గంలోకి తీసుకు వస్తా మన్నారు. ఆహారభద్రత నియమాలు అతిక్రమించే వారిపై తమ పరిధిలో తాము దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నా మన్నారు. ఆహార భద్రతా తనిఖీ అధికారుల టోల్ ఫ్రీ నంబర్ అన్ని ఆహార సరఫరా కేంద్రాల వద్ద విక్రేతలు ప్రదర్శించేటట్లు చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో మద్దిల పాలెం బీజేపీ మండల ప్రెసిడెంట్ డి.ఆనంద్, శివాజీ పాలెం బీజేపీ మండల ప్రెసిడెంట్ ధనరాజ్ నాయక్, 20వ వార్డు బీజేపీ ప్రెసిడెంట్ అనిల్, విశాఖ జిల్లా బీజేపీ సెక్రటరీ టి.భారతి, గాజువాక గోపాల పట్నం ఫుడ్ సేఫ్టీ అధికారి శ్రీనివాస్, అనకాపల్లి ఫుడ్ సేఫ్టీ అధికారి సతీష్, కార్యాలయ సిబ్బంది చంద్ర శేఖర్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.